క్లుప్తంగా

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న డీఎం, తదితరులు

దేవరకొండ : ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు కోరారు. దేవరకొండ డిపో ఆధ్వర్యంలో శబరిమల యాత్ర నేపథ్యంలో అయ్యప్ప స్వామి మాలధారులు ఆర్టీసీ బస్సులు బుక్ చేసుకుంటే ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో కిలో మీటర్‌కు రూ.65 ఉండగా ఈ ఏడాది రూ.59కి తగ్గించినట్లు తెలిపారు. అంతే కాకుండా టోల్ ఛార్జీలు కూడా ఆర్టీసీ భరిస్తుందన్నారు. పూర్తి వివరాలకు సెల్: 73828 33031, 73828 33070లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పడాల సైదులు, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం : నిడమనూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో 33–11 కేవీ పరిధిలో వాటర్ వర్క్స్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించుటకు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నిడమనూరు మండల విద్యుత్ ఏఈ జానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లోని గృహ, వాణిజ్య, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

డిండి : ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహద పడుతుందని ఎంఈఓ గోప్యానాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమగ్ర శిక్షణ రాణిలక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ నల్లగొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ తరగతులను ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ గోపినాయక్, లక్పతినాయక్, సీడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ కులాల జేఏసీ కన్వీనర్‌గా నాగేశ్వర్‌రావు యాదవ్



మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నియోజకవర్గ బీసీ కులాల జేఏసీ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన నాగేశ్వర్‌రావు యాదవ్‌ను బీసీ కుల సంఘాల జేఏసీ కన్వినరగ్‌గా నియమిస్తూ ఆ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ చారి శనివారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని హైదరాబాద్‌లో నియామక పత్రం అందుకున్నారు. తన నియమకానికి అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గణేష్‌చారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్‌లో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో కానుగుల రామేశ్ మృతిచెందారు. శనివారం ఆ మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ పరామర్శించి రూ.10వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి స్టడీ చైర్స్ బహూకరణ



స్టడీ చైర్స్ అందజేస్తున్న సాయిప్రసన్న కుమార్‌రెడ్డి

మిర్యాలగూడ : విద్యార్థుల సౌకర్యార్థం పట్టణంలోని గ్రంథాలయానికి బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బత్తుల సాయి ప్రసన్నకుమార్‌రెడ్డి స్టడీ చైర్స్‌ను శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాతృమూర్తి వెంకట్రావమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ చైర్స్ అందజేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందు ముందు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

కులగణనకు ధర్మసమాజ్ పార్టీ మద్దతు

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేకు ధర్మ సమాజ్ పార్టీ మద్దతు ఉంటుందని ఆ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు మామిడి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఉప కులాలను లెక్కించి ఎవరి జనాభా ఎంతో వారికంత వాటా ఇవ్వాలని ఆయన కోరారు.

పక్కాగా ట్రేడ్ లైసెన్స్‌ల జారీ

- మున్సిపాలిటీలో వ్యాపార లైసెన్స్‌ల అనుమతుల జారీలో నిబంధనలు మార్పు
- ప్రతి దుకాణం విస్తీర్ణం, వివరాలు ఇక ఆన్‌లైన్‌లో నమోదు
- ఒకే లైసెన్స్‌తో ఇతర వ్యాపారాలకు చెక్



మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డులోని దుకాణాలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్స్‌ల జారీలో నూతన విధానాన్ని అనుసరించేందుకు మిర్యాలగూడ మున్సిపల్ యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. క్షేత్ర స్థాయిలో ఉన్న దుకాణాలకు లైసెన్స్‌లు పొందే సంఖ్యకు పొంతన లేకుండా పోయింది. దీంతో పాత విధానానికి మున్సిపల్ శాఖ స్వస్తి పలకనుంది. ప్రధాన ప్రాంతాలతో, కాలనీల్లో ఉన్న వ్యాపార దుకాణాల వివరాలు, ఫొటో ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసేలా చర్యలను చేపట్టనున్నారు. తద్వారా మున్సిపాలిటీకి ఆదాయం రాబట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

దుకాణాలు ఎక్కువ.. లైసెన్సులు తక్కువ

మున్సిపాలిటీలో వేలాది దుకాణాలున్న వందల్లోనే వ్యాపార అనుమతులు తీసుకుంటున్నారు. అతి తక్కువగా యాజమానులు అనుమతులు పొందుతుండటంతో మున్సిపాలిటీ ఆర్థికంగా నష్టపోతుంది. ఈ సమస్యను అధికమించేందుకు నూతన విధానాన్ని అనుసరించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే 2016 మార్చి 13వ తేదిన అప్పటి కౌన్సిల్ తీర్మానం చేయడంతో జీఓ నంబర్ 165/2016 నుంచి ఇప్పటి వరకు ఒకటే ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజులను చెల్లిస్తున్నారు. 8 ఏళ్లుగా 59 రకాల దుకాణ సముదాయాలకు గాను 1753 ట్రేడ్ లైసెన్స్‌లను తీసుకొని అదే ఫీజును చెల్లిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఆ షాపుల రూపు రేఖలు మారినా కూడా అదే ఫీజును చెల్లించడంతో మున్సిపల్ ఆదాయం నష్టపోవాల్సి వస్తుంది. షాపులను బట్టి రూ.100నుంచి సుమారు రూ.6 వేలవరకు అప్పట్లో ట్రేడ్ లైసెన్స్‌లకు ఫీజును నియమించారు.

ఆదాయానికి గండి..

బడా వ్యాపారులు చాలా మంది పట్టణంలోని ఒకే ట్రేడ్ లైసెన్స్‌పై రెండు, మూడు వ్యాపారాలు నడిపిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు నిమ్మకునీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలో ఇప్పటికే వేలాది సంఖ్యలో వివిధ షాపులు, హోటల్స్, టిఫిన్ సెంటర్లు వెలిశాయి. వీరి ట్రేడ్ లైసెన్స్‌లను తీసుకోకపోవడంతో భారీ మొత్తంలో మున్సిపల్ ఆదాయం కొల్పోతుంది. సాగర్ రోడ్డులోనే విపరీతంగా ఉన్నప్పటికీ మున్సిపాలిటీలో మొద్దు నిద్రను వీడటం లేదు. అయితే ఒక ట్రేడ్ లైసెన్స్‌పై ఇతర వ్యాపారులు చేస్తున్న వారితో మున్సిపల్ సిబ్బందికి ఇతర లావాదేవిలు ఉన్నాయనే ప్రచారం సాగుతుంది. కానీ ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకొని వారికి నోటీసులు కూడా ఇవ్వలేని స్థితితో మున్సిపల్ అధికారులు ఉండటం గమనార్హం.

రుసుము భారంతో వెనుకడుగు

వాణిజ్య దుకాణాలకు హరిత రుసుము రూ.వేయి వసూలు చేస్తున్నారు. దుకాణాల వైశాల్యానికి అనుగుణంగా రుసుము నిర్దేశిస్తున్నారు. వేలాది రూపాయలు భరించలేక అనేక మంది అనుమతి పత్రాలను పొందేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని సారించి క్షేత్రస్థాయిలో చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించింది.

మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు



ట్రేడ్ లైసెన్స్‌కు సంబంధించి ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే చేపడతాం. గతంలో మాదిరిగా కాకుండా కొత్త విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తాం. అదే విధంగా ఒకే ట్రేడ్ లైసెన్స్‌పై ఇతర వ్యాపారాలు నడిపిస్తే వారికి ముందస్తుగా నోటీసులు జారీ చేస్తాం. ఈ విషయంలో మున్సిపల్ సిబ్బందికి తెలిసి కూడా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో పరిశీలించి వారికి నోటీసులు జారీ చేయించేందుకు చర్యలు చేపడతాంల.

– మహ్మద్ యాసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

తల్లిదండ్రుల పోషణ చూసుకోకపోతే చర్యలు తప్పవు



సబ్ కలెక్టర్‌కు తన గోడును వెల్లబోసుకుంటున్న వృద్ధుడు

మిర్యాలగూడ : వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ కొడుకులు చూసుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన ధనావత్ మాల్యా తన ఐదుగురు కుమారులు తనను పోషించడం లేదని చెప్పేందుకు వచ్చిన వృద్ధుడిని చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనకున్న ఆరు ఎకరాల వ్యవసాయ భూమిని కొడుకులు పంచుకోని వ్యవసాయం చేసుకుంటున్నారని, తన భార్య ఏడాది క్రితం చనిపోయిందని తెలిపారు. అప్పటి నుంచి తన పోషణ చూసుకోవడం లేదని గతంలో ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటి ఆర్డీఓ తన పోషణకు ప్రతి కొడుకు నెలకు రూ.1500 ఇవ్వాలని ఆదేశించారని అయినా ఇప్పటివరకు పోషణ భత్యం ఇవ్వడం లేదన్నారు. 9సార్లు ఆఫీసుకు రావడంపై సబ్ కలెక్టర్ స్పందించారు. పోషణ భత్యం ఇవ్వని కుమారులపై కేసు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



కొడిరెక్క జయరాజు అధ్యక్షుడు



సాజీద్ అలీ, ప్రధాన కార్యదర్శి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ పట్టణ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడంతో పాటు పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. అనంతరం మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కొడిరెక్క జయరాజు(బకల్‌వాడీ పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా సాజీద్ అలీ(గీతామందిర్ పాఠశాల)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో జరగనున్న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి నాగమణి, యూటీఎఫ్ రాష్ట్ర నేత బక్కా శ్రీనివాస్‌చారి, జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, ఆడోతు చిన వెంకన్న, దయాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పనులను వెంటనే పూర్తి చేయాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, పబ్లిక్, నేషనల్ హైవే అధికారులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల విఫలమైన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, రోడ్ల విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మతు పనులు, లైటింగ్ ఏర్పాట్లను అధికారులతో చర్చించి వెంటనే పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో కలిసి పట్టణంలోని పలు కాలనీలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

త్రిపురారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిన తరువాత బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల్లో వెనకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశంపై విచారణకు వచ్చిన వెనకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా అంబటి సోమయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేస్తున్న సమగ్ర కుటంబ సర్వే దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సభ్యులు ఉన్నారు.

నేటి నుంచి ద్వాదశ వారోత్సవాలు ప్రారంభం



విద్యుత్ దీపాల అలంకరణలో సాయిబాబ ఆలయం

డిండి : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం ద్వాదశ వారోత్సవాలు ఆది, సోమవారం రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పానుగంటి నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపానరు. ఆదివారం నగర సంకీర్తన, కాగడ హారతి, అభిషేకం, సంస్థాన హారతి, మంటపారాధాన, లక్ష పుష్పార్చన, గణపతి పూజ, లక్ష్మీ గణపతి హోమం, సకల దేవత ప్రీతిహోమం, అష్టలక్ష్మీహోమం, సోమవారం 108 కలశములతో మహాభిషేకం, సాయిబాబా పల్లకి సేవ తదితర వంటి పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

కొనసాగుతున్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు



రైల్వే అండర్‌పాస్ నిర్మాణం వద్ద తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసిన భారీ క్రేన్లు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో చేపడతున్న అండర్‌పాస్ పనులు కొనసాగుతున్నాయి. రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే గేట్ గుండా చిల్లాపురం, పెద్దదేవులపల్లి, అజ్మీరా తండా, రాఘవపురంతండా, ఐలాపురం గ్రామాలకు వెళ్లే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఒక్కోసారి రైల్వే గేట్ పడటంతో గంటల తరబడి గేట్ మూసి వేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రైలు పట్టాల కిందనుంచి మట్టిని తవ్వే పనులను శనివారం నుంచి చేపట్టారు. నిలో భాగంగా రైలు పట్టాలను కొంతమేర కట్‌చేసి భారీ క్రేన్‌ల సాయంతో ఆ ప్రాంతంలో తాత్కాలిక రైలు పట్టాలు కలిగిన వంతేనను అనుసంధానం చేశారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఉదయం 11గంటలకు ప్రారంభించిన పనులు మద్యాహ్నం 3గంటల వరకు శరవేగంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పనులతో ఈ రూట్లలో నడిచే పలు రైళ్లు రెండు గంటల పాటు అలస్యంగా నడిచాయి. ఇక నేటి నుంచి రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్ని రైళ్లు సమయానుకులంగా నడుస్తాని రైల్వే అధికారులు తెలిపారు. త్వరలోనే అండర్‌పాస్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

దేవరకొండ : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లేటి భాస్కరాచారి, రాజారావు, జనార్దన్ గౌడ్,కృష్ణాచారి, శ్రీను, లలిత, రాములు, నాగయ్య, రమేష్, లింగంపల్లి మధు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని దుగ్యాల మోడల్ స్కూల్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమై విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ధ్వంసమైన రోడ్డును ఆయన పరిశీలించి మాట్లాడారు.మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు మరమ్మతులకు గురైన రోడ్డుపై ప్రయాణించి ప్రమాదాలకు గురైన ఘటనలు చాలా ఉన్నాయని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దున్న రవి, ఇద్దిరాములు, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

కొండమల్లేపల్లి : జాతీయ పత్రికా దినోత్సవాన్ని మండల కేంద్రంలోని విశ్రాంత భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల విలేకరులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు విలేకరులు వారధులుగా పనిచేస్తారని, వాస్తవాలను వెలికితీసి నిజాలను నిర్భయంగా రాస్తే ప్రజల్లో గుర్తింపు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగ్యానాయక్, పాక అనీల్‌కుమార్, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలి నిత్య అన్నదాన సత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు. 1952లో లక్ష్మణ్ బాపూజీ రూపొందించిన సహకార సంఘాలు దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం జలదృశ్యంలోనే పురుడు పోసుకుందన్నారు. అనంతరం మాట్లాడిన పలువురు పద్మశాలి సంఘం నాయకులు లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలువేరు కాశీనాథ్, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, గోశిక యాదగిరి, సిరిపోతు వెంకటపతి, పొట్టబత్తిని సత్యనారాయణ, రాపోలు వీరమోహన్, సత్యమూర్తి, పగిడిమర్రి విశ్వం, ఏలె యాదయ్య, శిందాసు కృష్ణయ్య, పగిడిమర్రి రఘురాములు,పున్న వెంకటేశ్వర్లు,గాజుల ఆంజనేయులు,వనం చంద్రమౌళీ, చేరిపల్లి ఎల్ల య్య, ఆలంపల్లి నర్సింహ, పులిజాల శ్రీనివాసులు, గాజుల మురళి, పులిపాటి నర్సింహ, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆది, సోమవారం నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో మొత్తం 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 420 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షలకు 7,944 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు పరీక్షా సమయం కంటే 1గంట ముందుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ తీసుకున్న తరువాత కేంద్రానికి అనుమతిస్తారన్నారు. కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు

మిర్యాలగూడ అర్బన్ : గ్రూప్–3 పరీక్ష కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. శనివారం పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 28పరీక్షా కేంద్రాలకు నలుగురు సీఐలు, 15మంది ఎస్ఐలు 28మంది ఏఎస్ఐలు 113మంది హెడ్ కానిస్టేబుళ్లు మొత్తం 160మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష నిర్వహించే రెండు రోజులు పట్టణంలోని అన్ని జీరాక్స్ సెంటర్లను మూసివేయాలని, పరీక్షా కేంద్రానికి మూడు వందల మీటర్ల వరకు రెండు రోజుల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన ప్రవర్తించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూ టౌన్, రూరల్, హాలియా, నాగార్జునసాగర్ సిఐ లు కరుణాకర్, నాగార్జున, వీరబాబు, జనార్ధన్, బీసన్న పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అయ్యప్పమాలధారులు



పూజ చేస్తున్న గోవిందరెడ్డి దంపతులు

పెద్దవూర: మండలంలోని బట్టుగూడెం గ్రామంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీఇష్ట కామేశ్వరి, ఆంజనేయ సహిత అయ్యప్ప దేవాలయ ఆవరణలో అయ్యప్ప మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కూన్‌రెడ్డి గోవిందరెడ్డి, అయ్యప్ప మాలాధారులు మహా పడిపూజను తాంత్రిక్ మునగాల రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన మంటపాలలో వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి,అయ్యప్ప, ఆంజనేయ, మాలిక పురోత్తమ్మ, వెంకటేశ్వర స్వామి విగ్రహాలను అలంకరించారు. 18మెట్లను ఏర్పాటు చేసి జ్యోతులను వెలిగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసిమ జిల్లాకు చెందిన సంగీత స్వరనిధి, జాతీయ అవార్డు గ్రహీత రాజేశ్ గురుస్వామి బృందం పాడిన భక్తి గీతాలు భక్తులను అలరించాయి. అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి 4500 మంది అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలాధారణ స్వాములకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, మిర్యాలగూడెం ఎమ్మెల్యేలు కుందూరు జయవీర్‌రెడ్డి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, దిలీప్‌రెడ్డి, పూజా నిర్వాహకులు కూన్‌రెడ్డి గోవిందరెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాల్‌రెడ్డి, గురుస్వాములు గోవింద్, సెదిరెడ్డి, శంకర్, రామాంజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, వి జయేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, రాహుల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సన్నీ, మహేందర్‌రెడ్డి, పరమేష్, పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



దుకాణాలు తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : 125 మైక్రాన్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని, ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని రైతు బజారుతో పాటు సాగర్ రోడ్డులోని పలు దుకాణాలు, టిఫిన్ సెంటర్లు తదితర వాటిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ముగ్గురికి ఫైన్ వేయడంతో తక్కువ మైక్రాన్ ఉన్న ప్లాస్టిక్‌ను మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రణతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఎవరైన ప్లాస్టిక్‌ను విక్రయిస్తే వారికి జరిమానతో పాటు కేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్–1 జాఫర్, శానిటరి ఇన్‌స్పెక్టర్–2 వెంకటరమణ, మున్సిపల్ జవాన్లు సాధిక్, విజయ్, వీరయ్య, తిరుపతయ్య, కె. శ్రీను, డి. శ్రీను, దైద వెంకటీలతో పాటు పలువురు సిబ్బంది తదితరులున్నారు.

సింహగర్జనను విజయవంతం చేయాలి



త్రిపురారం : మాలల సింహగర్జన కరపత్రం ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

త్రిపురారం : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సింహగర్జనకు అధిక సంఖ్యలో మాలలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోలి సైదులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నెస్పీ క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు జానయ్య, సైదులు, విజయకుమార్, జలెందర్, కోటేష్, చెన్నాలు, రమేష్, మధు, యాదగిరి, రాము, సైదులు, సత్తయ్య, వెంకట్, లక్ష్మణ్, సూరి, ఎలక్షన్‌రావు, రమేష్, ఔతం పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

హాలియా : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 23న నల్లగొండలో నిర్వహించనున్న మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ జిల్లా చైర్మన్ లకు మాల మధుబాబు పిలుపునిచ్చారు. శనివారం హాలియా పట్టణంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన సదస్సు కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా వైస్ చైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, నామ చక్రవర్తి, అంగరాజు స్వర్ణలత, ఉన్నారు.